క్లుప్తంగా

ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు




ఆదిమూలపు సురేష్ దద్దాల నారాయణ

సింగరాయకొండ/కనిగిరి రూరల్: ప్రజలకు వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి, పీఏసీ సభ్యుడు, మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. పార్వతీ పరమేశ్వరుల దీవెనలతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్, కమిషనర్

కనిగిరిరూరల్: ఉచిత వైద్య శిబిరాలను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని చైర్మన్ గఫార్, కమిషనర్ డానియేల్ జోసఫ్ ప్రారంభించారు. అనంతరం కమిషనర్ డానియేల్ జోసఫ్ మాట్లాడుతూ కార్మికుల ఆరోగ్య సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహించడాన్ని కొనియాడారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎస్కే నాయబ్ రసూల్, మదర్ థెరిస్సా సేవా సమితి అధ్యక్షుడు ఎస్ఎస్ రసూల్, విజేత విద్యా సంస్థల అధినేత పి.అరుణోదర్, పులి శ్రీనివాసులరెడ్డి తదితరులు పాల్గొన్నారు

సంగమేశ్వరం వద్ద పటిష్ట బందోబస్తు



చెన్నిపాడు సంగమేశ్వరం దేవాలయం వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్సై అనూక్

పొన్నలూరు: మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రసిద్ధ చెన్నిపాడు సంగమేశ్వరం దేవాలయం వద్ద బుధవారం పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్సై అనూక్ అన్నారు. మండలంలోని చెన్నిపాడు సంగమేశ్వరం దేవాలయాన్ని మంగళవారం సందర్శించి శివరాత్రి ఏర్పాట్లను పరిశీలించి ఆలయ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. దేవాలయానికి వచ్చే భక్తులు తమ వాహనాలను కేటాయించిన పార్కింగ్ స్థలంలో ఉంచాలన్నారు. ముఖ్యంగా మహిళలు, తోటి భక్తులతో మర్యాదగా నడుచుకొని స్వామిని దర్శించుకోవాలన్నారు. ఎలాంటి అసాంఘిక కార్యకలపాలకు పాల్పడినా వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు మంచి వాతావరణంలో శివరాత్రి పండుగను సంతోషంగా జరుపుకోవాలన్నారు.

వైభవంగా హనుమంత వాహన సేవ



నారాయణస్వామి పల్లకిసేవ నిర్వహిస్తున్న భక్తులు

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో మంగళవారం అర్చకులు మంకాల శివ ప్రసాద్, పప్పు శ్రీకాంత్‌శర్మ ఆధ్వర్యంలో హోమాలు వేదమంత్రాలతో నిర్వహించారు. రాత్రికి నారాయణస్వామి పల్లకిసేవ, శ్రీదేవి, భూదేవి సమేత విష్ణుమూర్తి ఉత్సవమూర్తులకు హనుమంత వాహనంపై గ్రామోత్సవం వైభవంగా సాగింది. ఆలయ చైర్మన్ కొమ్మినేని చిన ఆది నారాయణ, ఈఓ శ్రీగిరిరాజు నరసింహబాబు, కొమ్మినేని వెంకట్రావు, భక్తులు, ఉభయదాతలు పాల్గొన్నారు.

దాతల ఔదార్యం..అధికారుల నిర్లక్ష్యం..

- మూతపడిన వాటర్‌ప్లాంట్
- తాగునీటికి తప్పని ఇక్కట్లు
- మాకేం సంబంధం లేదని చేతులు దులుపుకున్న అధికారులు



పాతసింగరాయకొండలో మూతపడిన వాటర్‌ప్లాంట్

సింగరాయకొండ: దాత సహకారంతో ఏర్పాటైన వాటర్‌ప్లాంట్ అధికారుల నిర్లక్ష్యంతో మూతపడటంతో గ్రామస్తులు తాగునీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారు. ఈ ఘటన మండలంలోని పురాణ ప్రసిద్ధి చెందిన వరాహాలక్ష్మీనరశింహస్వామి దేవస్థానం ఉన్న పాతసింగరాయకొండ పంచాయతీలో జరిగింది. ఓ పక్క వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు సమీక్షలు చేస్తున్నా..స్థానికంగా పంచాయతీ అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.

పట్టించుకునేదెవరు..?

గ్రామంలో గతంలో జీవీఆర్ ఆక్వా కంపెనీ వారు గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు తమ సొంత నిధులతో వాటర్‌ప్లాంటు నిర్మించి పంచాయతీకి అప్పగించారు. తరువాత ప్లాంట్ నిర్వహణ పంచాయతీ ఆధ్వర్యంలో జరిగింది. తరువాత ప్లాంట్ మరమ్మతుల కారణంగా మూతపడటంతో గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పంచాయతీ నిధులతో ప్లాంటు మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకుని వచ్చారు. ఆ తరువాత పలుమార్లు మరమ్మతులకు గురైనా పంచాయతీ నిధులతోనే మరమ్మతులు చేస్తూ వచ్చారు. ఈ ప్లాంట్ వలన గ్రామస్తులతో పాటు ఆలయానికి వచ్చే భక్తులకు, గుడిలో వివాహాలు చేసుకునే వారికి తాగునీటి ఇబ్బంది లేకుండా ఉంది. కానీ చాలారోజులుగా ప్లాంటు మరమ్మతుల కారణంగా ప్లాంటు మూతపడింది. ప్రస్తుతం ఆ ప్లాంటులో పశువులను పెంచుకుంటున్నారు. గత ప్రభుత్వంలో ప్లాంటు మరమ్మతులకు గురైతే రిపేరు చేయించారని, ప్రస్తుతం ప్లాంటు మూతపడ్డా పట్టించుకోవటం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. దాతలు ప్లాంటు నిర్మించి పంచాయతీకి అప్పగిస్తే..చిన్న చిన్న మరమ్మతులు కూడా చేయకపోతే ఎలా అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ప్లాంట్ మరమ్మతులకు గురవడంతో ప్రతిరోజు రెండు కిలోమీటర్ల దూరం వెళ్లి పకీరుపాలెం లోని ప్లాంటు నుంచి నీరు తెచ్చుకుంటు ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఈఓఆర్డీ సుధాకర్‌ను వివరణ కోరగా వాటర్‌ప్లాంట్ పంచాయతీకి సంబంధం లేదని కార్యదర్శి చెబుతున్నారని సమాధానమిచ్చారు. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావును వివరణ కోరగా..దాతల సహకారంతో నిర్మించిన ప్లాంట్‌కు పంచాయతీకి సంబంధం లేదని చెప్పారు. కానీ గత ప్రభుత్వ హయాంలో ఎన్నిసార్లు మరమ్మతులకు గురైనా పంచాయతీ నిధులతోనే మరమ్మతులుచేసి వినియోగంలోకి తీసుకువచ్చారు. కానీ ప్రస్తుతం ఎవ్వరూ పట్టించుకోవడంతో గ్రామస్తులు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్లాంట్‌ను వినియోగంలోకి తీసుకువచ్చి ఇబ్బందులు తీర్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మహా శివరాత్రికి ముస్తాబు..

– మహాశివరాత్రి పర్వదినానికి శివాలయాలు ముస్తాబయ్యాయి. కొండపి, కనిగిరి నియోజకవర్గాల్లోని శివాలయాలను విద్యుత్ దీపాలతో తీర్చిదిద్దారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేశారు. రాత్రికి జాగరణ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



ప్రత్యేక విద్యుద్దీపాలంకరణలో పామూరు భుజంగేశ్వరస్వామి, అష్టాదశ అమ్మవార్లు, ద్వాదశజ్యోతిర్లింగ ఆలయం



జమ్ములపాలెంలో శివలింగాలకు అమర్చనున్న 1,116 నాగ పడగలు



జమ్ములపాలెంలో ముస్తాబైన 1,116 మహాశివలింగ వేదిక



విద్యుత్ దీపాలంకరణలో పునుగోడు సిద్ధేశ్వర స్వామి ఆలయం



కనిగిరిలో ఉత్సవాలకు ముస్తాబైన విజయ మార్తాండేశ్వర స్వామి ఆలయం



కె.బిట్రగుంట కాలభైరవస్వామి దేవస్థానంలో ఏర్పాట్లు

పెద్ద మౌలాలి మృతి పార్టీకి తీరని లోటు



పెదమౌలాలి భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న ఇన్‌చార్జ్ దద్దాల, నాయకులు

సీఎస్‌పురం(పామూరు): వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు షేక్.పెద్దమౌలాలి(47) మృతి పార్టీకి తీరని లోటని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ అన్నారు. మండలంలోని ఉప్పలపాడు గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకుడు షేక్.పెద్దమౌలాలి అనారోగ్యంతో సోమవారం రాత్రి మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఇన్‌చార్జ్ దద్దాల నారాయణయాదవ్, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి మరికొందరు నాయకులు మంగళవారం మృతుని నివాసానికి వెళ్లి భౌతికకాయానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. దద్దాల మాట్లాడుతూ పార్టీకోసం మౌలాలి కృషి కొనియాడదగినదన్నారు. ఈసందర్భంగా మృతుని భార్య, పిల్లలను పరామర్శించి అండగా ఉంటామని భరోసా ఇచ్చిరు. నివాళులర్పించిన వారిలో సర్పంచ్ యంబడి ప్రవీణ్ కుమార్, సిద్దు వెంకటరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు వాకమళ్ల రాజశేఖర్ రెడ్డి, ఎస్సీసెల్ నాయకులు కటికల వెంకటరత్నం, పాలుగుళ్ల రత్నారెడ్డి, నామాలరెడ్డి, జాన్సన్, షేక్.నాయబ్‌రసూల్, గొబ్బిళ్ల శ్రీను, ఈర్ల శ్రీను, మోటు, కంటు కేశవ పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

- వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్



డాక్టర్ దద్దాల నారాయణను సన్మానిస్తున్న డాక్టర్ రసూల్

కనిగిరిరూరల్: వైఎస్సార్ సీపీ అనుబంధ సంఘాల కమిటీ అధ్యక్షులు క్షేత్ర స్థాయి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో పార్టీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్‌ను వైఎస్సార్ సీపీ వలంటీర్ విభాగం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రసూల్ మంగళవారం కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను, సూపర్ సిక్స్ మోసాలను, రెడ్ బుక్ దుర్మార్గాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. పార్టీ వలంటరీ విభాగం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రసూల్ మాట్లాడుతూ జిల్లాలో, నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి అవిశ్రాంత కృషి చేస్తానన్నారు. అందరి సలహాలు, సూచనలతో గ్రామ, పట్టణ, మండల, నియోజకవర్గ కమిటీల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని వెల్లడించారు. తన నియామకానికి కృషి చేసిన పార్టీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

కష్టంతో కాదు ఇష్టపడి చదవాలి



సీతారాంపురం పాఠశాల వార్షిక వేడుకల్లో నృత్యాలు చేస్తున్న బాలికలు



మర్రిపూడి: సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విద్యార్థులు



మాట్లాడుతున్న చైర్మన్ అబ్దుల్ గఫార్

పొన్నలూరు: ప్రతి విద్యార్థిని కష్టంతో కాకుండా ఇష్టపడి చదివి భవిష్యత్‌లో అత్యున్నత స్థాయికి ఎదగాలని కేజీబీవీ ప్రత్యేక అధికారి సుభాషిణి అన్నారు. మండలంలోని మాలపాడు కేజీబీవీ విద్యాలయం వార్షికోత్సవ, పది, ఇంటర్ విద్యార్థినుల వీడ్కోలు వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదరికం చదువుకు అడ్డుకాదని, ప్రతి విద్యార్థినీ లక్ష్యంతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. విద్యార్థినులు ఉన్నత విలువలు, మంచి వ్యక్తిత్వాన్ని పెంపొందించుకొని పట్టుదల, క్రమశిక్షణతో రానున్న పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. అనంతరం విద్యార్థునులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఉపాధ్యాయునులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

మర్రిపూడి: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఎస్ఎంసీ చైర్మన్ పల్లా మురళీ అన్నారు. స్థానిక గార్లపేట జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో ప్రదానోపాధ్యాయుడు తూగుట్ల బిక్షాల్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థుల వీడ్కోలు వేడుకలు నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి బాగా చదువుకుని పరీక్షలు రాసి మంచి మార్కులు సాధించాలన్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆదిశేషు, నమేష్, శ్రీరాం మురళీ, ఆదినారాయణ,గౌస్‌బాషా, స్వర్ణ, అమరేశ్వరి, ఉమా మహేశ్వరి పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: మండల పరిధిలోని సీతారాంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం పద్మావతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంఈఓ జి.పెద్దిరెడ్డి మాట్లాడారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ సానికొమ్ము వెంకటేశ్వరెడ్డి, హెచ్ఎంపాడు పాఠశాల హెచ్ఎం బొప్పరాజు సుబ్బారావు, వాలిచర్ల హెచ్ఎం మాలకొండయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కనిగిరిరూరల్: విద్యతోనే బంగారు భవిష్యత్ సాధ్యమని మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో వీడ్కోలు సభలు, వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు. స్థానిక జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కలువ విజయలక్ష్మి, ప్రిన్సిపాల్ టి.వెంకటరెడ్డి, ఎస్ఎంసీ కమిటీ చైర్మన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. చింతలపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం రామశర్మ అధ్యక్షతన నిర్వహించిన వేడుకల్లో ఎస్ఎంసీ కమిటీ చైర్మన్ బైరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి.

రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏడీఏ నిర్మలాకుమారి

పీసీపల్లి: కంది రైతులంతా రైతు సేవా కేంద్రాల్లో పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వ్యవసాయాధికారి ప్రకాషరావు అన్నారు. మండలంలోని మురుగమ్మి నేరేడుపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రైతులు రిజిస్ట్రేషన్ చేసుకుంటే ప్రభుత్వమే మద్దతు ధరకు గొనుగోలు చేస్తుందన్నారు. గ్రామ వ్యవసాయ సహాయకులు సాయి ప్రియ, అఖిల్, రైతులు పాల్గొన్నారు

పామూరు: రైతులంతా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఏఓ కె.రాధ అన్నారు. మండలంలోని దూబగుంట్ల, ఇనిమెర్ల రైతుసేవాకేంద్రాల్లో శిబిరాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. మండలంలో పీఎం కిసాన్ పొందుతున్న 7053 మంది రైతుల్లో కేవలం 48 శాతం మంది మాత్రమే రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు. కార్యక్రమంలో వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.

కొండపి: రైతులంతా తప్పనిసరిగా పంట నమోదు, ఈకేవైసీ మార్చి 3 లోగా చేయించుకోవాలని ఏడీఏ ఈ నిర్మలకుమారి అన్నారు. మండలంలోని నేతివారిపాలెం,కట్టవారిపాలెం గ్రామాల్లో వ్యవసాయాధికారి డి.విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఒంగోలు వ్యవసాయాధికారి శైలజ, గ్రామ వ్యవసాయ సహాయకులు డి.శ్రీనివాసరావు, జి.రమ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎస్‌పురం(పామూరు): ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఈనెల 28వ తేదీలోగా పూర్తిచేయాలని ఏడీఏ వెంకటరమణ అన్నారు. మండలంలోని అగ్రహారంలో మంగళవారం ఫార్మర్స్ రిజిస్ట్రీ నమోదు విధానం, ప్రాముఖ్యతను వివరించారు. ఏఓ బి.సంపత్‌కుమార్, ఏఈఓ పి.శ్రీనివాసులు, వీఏఏలు రమాశారద, వెంకటరెడ్డి, రవికుమార్, రవిశేఖర్, అఖిల్‌బాబు, హరీష్, వల్లపుశెట్టి వెంకటనారాయణ, బాలిరెడ్డి, పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్షా సామగ్రి అందజేత

సీఎస్‌పురం(పామూరు): దాతలు సమకూర్చిన పరీక్షా సామగ్రిని విద్యార్థులు వినియోగించుకోవాలని ఎంపీడీఓ మంచికంటి రంగసుబ్బరాయుడు అన్నారు. స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు పెన్నులు, ప్యాడ్లు, ఇతర సామాగ్రి అందజేశారు. కేజీబీవి విద్యాలయం ఎస్ఓ షేక్.రేష్మ, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థుల సమ్మేళనం ఓ మధురానుభూతి



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న జెడ్పీటీసీ, ముత్యాల నారాయణరెడ్డి, నేతాజీ సుబ్బారెడ్డి.

సీఎస్‌పురం(పామూరు): పూర్వ విద్యార్థుల సమ్మేళనం మధురానుభూతిని ఇస్తుందని జెడ్పీటీసీ మేకల శ్రీనివాస యాదవ్, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల నారాయణరెడ్డి, నేతాజి సుబ్బారెడ్డి అన్నారు. మండలంలోని అంబవరం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం మంగళవారం పూర్వ విద్యార్థుల సంఘ అధ్యక్ష, కార్యదర్శులు ఎంవీ.నేతాజీ సుబ్బారెడ్డి, జీవీ కృష్ణంరాజు, పాఠశాల హెచ్ఎం హనుమంతరావు అధ్యక్షతన నిర్వహించారు. ఎంవీ భాస్కర్‌రెడ్డి, లైబ్రరీ నరసరాజు, సర్పంచ్‌లు ముప్పాళ్ల శ్యామల, కొండూరు కొండయ్య, ఎల్.ఆంథోని, దుర్గ కోనారెడ్డి, కృష్ణమూర్తి, చెన్నయ్య పాల్గొన్నారు.

చిన్నారుల సమగ్రాభివృద్ధికి కృషి చేయాలి

పొన్నలూరు: అంగన్‌వాడీ చిన్నారుల విద్య, పోషణతో పాటు సమగ్రాభివృద్ధికి కృషి చేయాలని ఐసీడీసీ సూపర్‌వైజర్ రమాదేవి అన్నారు. స్థానిక జెడ్పీ పాఠశాల్లో ఆరు రోజులుగా జరుగుతున్న జ్ఞాన జ్యోతి శిక్షణా తరగతులు మంగళవారంతో ముగిశాయి.శిక్షకులు నాగేశ్వరరావు, శ్రీనివాస్, కుమార్ పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: అంగన్‌వాడీ చిన్నారులకు సృజనాత్మకమైన విద్యనందించాలని సీడీపీఓ సరోజిని, ఎంఈఓ జి.పెద్దిరాజు అన్నారు. జ్ఞానజ్యోతి కార్యక్రమంలో భాగంగా గత వారం రోజులుగా అంగన్‌వాడీలకు నిర్వహిస్తున్న శిక్షణ మంగళవారంతో ముగిసింది. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు షేక్ గౌస్‌నీషాబేగం, ఆర్పీలు వెంకటేశ్వరరెడ్డి, జార్జి, ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సేవా దృక్పథం కలిగి ఉండాలి



బహుమతులు అందజేస్తున్న డాక్టర్, సీపీ, డైరెక్టర్లు

పామూరు: విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, సేవా దృక్పథం కలిగి ఉండాలని డాక్టర్ దాసరి హరిబాబు, విద్యాసంస్థల సీపీ కల్లూరి రామిరెడ్డి అన్నారు. స్థానిక వివేకా హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలు, 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం మంగళవారం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వార్షిక పరీక్షల్లో విద్యార్థులు నూరుశాతం ఫలితాల సాధన దిశగా కష్టపడి చదవాలన్నారు. డైరెక్టర్ బైరెడ్డి జయరామిరెడ్డి, కార్యదర్శి బండి భాస్కర్‌రావు, డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ మూర్తి మహాలక్ష్మయ్య, ఒమేగా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వరు పాల్గొన్నారు.

వనరుల గణనపై శిక్షణ

కనిగిరిరూరల్: చిన్న తరహా నీటి పారుదల వనరులు, వాటర్ బాడీల గణనపై గ్రామ రెవెన్యూ అధికారులు, సిబ్బంది అవగాహన కల్గి ఉండాలని జిల్లా గణాంకాధికారి పి.వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో మంగళవారం కనిగిరి, వెలిగండ్ల, పీసీపల్లి, హనుమంతునిపాడు మండలాల గ్రామ రెవెన్యూ అధికారులకు శిక్షణ ఇచ్చారు. తహసీల్దార్ రవి శంకర్, డివిజనల్ ఉప గణాంకాధికారి సుధాకర్, సహాయ గణాంకాధికారులు పిల్లి వెంకట రమణారెడ్డి, వెంకట రామిరెడ్డి, నాల్గు మండలాల గ్రామ రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు. అనంతరం మండలంలోని ఏరువారిపల్లిలో సర్వే చేసి, కంది పైరు పంట కోత ప్రయోగాలను జిల్లా గణాంకాధికారి పి. వేణుగోపాల్‌రెడ్డి పర్యవేక్షించారు.

ప్రణాళికాబద్ధంగా లక్ష్యాన్ని సాధించాలి



మాట్లాడుతున్న డాక్టర్ ప్రదీప్

సింగరాయకొండ: ప్రతి విద్యార్థి ప్రణాళికాబద్ధంగా లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేయాలని నటుడు, నిర్మాత, మోటివేషనల్ ట్రైనర్, నంది అవార్డు గ్రహీత డాక్టర్ కేవీ ప్రదీప్ విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. స్థానిక శ్రీవిద్యానికేతన్ హైస్కూలులో మంగళవారం రాత్రి జరిగిన ఫేర్‌వెల్ ఫంక్షన్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కరస్పాండెంట్ సైకం వెంకటేశ్వరరావు, మర్రి శ్రీనివాసరావు, రామకృష్ణ, ఆంజనేయులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.